క్లుప్తంగా

రూ.55,500ల ఆదాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ శివారులోని ఫణిగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద తైబజార్, కొబ్బరికాయలు అమ్ముకొనుటకు గాను సోమవారం ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ బహిరంగ వేలం ద్వారా ఆలయానికి రూ.55,500ల ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి అదనంగా రూ.2,500 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో దేవాదయ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాటదారులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి



సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సోమవారం ప్రగతి భవన్‌లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సమస్యలపై సీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని మేళ్లచెరువు శివాలయం, జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధితో పాటు వివిధ పెండింగ్ పనుల పూర్తికి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. మేళ్లచెరువులో జరిగే శివరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర పండుగ హోదా కల్పించాలని, హుజూర్‌నగర్‌కు పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయాలని కోరుతూ సీఎంకు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. వీటి విషయమై సానుకూల నిర్ణయం తీసుకుంటానని సీఎం హామీ ఇచ్చినట్లు చెప్పారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

మునగాల : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో స్వర్ణభారతీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, ఆర్టీఐ సెల్ జిల్లా కన్వీనర్ కొండ్లె రవికుమార్, నవీన్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య ట్రస్ట్ సేవలకు గుర్తింపు



జనచైతన్య ట్రస్ట్ ఫౌండర్ వంశీని సన్మానిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన జన చైతన్య ట్రస్ట్ సభ్యులు చేస్తున్న రక్తదానం, సేవా కార్యక్రమాలకు గుర్తింపు లభించింది. మిర్యాలగూడెంలో జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ప్రఖ్యాత రక్తదాత డాక్టర్ సంపత్ చేతుల మీదుగా జన చైతన్య సభ్యులను సన్మానించి, మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ ఫౌండర్ పి.వంశీ, అధ్యక్షుడు పి.సాయి, ఉపాధ్యక్షుడు పి.శివశంకర్, కార్యదర్శి రమేష్, జయంత్, సాయి, అహ్మద్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



మట్టపల్లి ఆర్యవైశ్య సత్రంలో వాసవీమాతకు పూజలు చేస్తున్న భక్తులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల ఆర్యవైశ నిత్యాన్నదాన సత్రంలో సోమవారం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమార్చన, పారాయణం, నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సత్ర కమిటీ సభ్యులు విశ్వనాథం, విద్యాసాగర్, వేణుగోపాలరావు, రామయ్య, స తీష్, అరవింద్ ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

గరిడేపల్లి : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని లయోలా కళాశాల బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు, స్థితిగతులపై అధ్యయనం చేశారు. సోమవారం గరిడేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బి.లవకుమార్, నరేష్, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ త్రిపురం అంజన్‌రెడ్డి, నరేష్, మానస, జ్ఞానసిరి, అక్షర, అఖిల, హారిక, సింధు, వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, అంజయ్య, అంజన్‌రెడ్డి, పిచ్చయ్య, రాంరెడ్డి తదితరులున్నారు.

మర్రికుంట వంతెనకు మోక్షం



మర్రికుంట వద్ద ఇరుకుగా ఉన్న వంతెన



శిథిలావస్థకు చేరిన మర్రికుంట వంతెన

- కుతుబ్‌షాపురం, మర్రికుంట వద్ద గల వంతెనలకు నిధులు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

గరిడేపల్లి : మండలంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువపై గల మర్రికుంట, కుతుబ్‌షాపురం వంతెనలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. వంతెనల పునర్నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.29 కోట్లు మంజూరు చేసింది. ఆయా వంతెనలు ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో గ్రామాల ప్రజలు స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన వంతెనల విషయాన్ని మంత్రి కేటీఆర్‌కు తెలియపరిచారు. దీంతో మంత్రి కేటీఆర్ ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మర్రికుంట వంతెనకు రూ.1.93 కోట్లు, కుతుబ్‌షాపురం వంతెనకు రూ.1.36 కోట్ల నిధులు మంజూరు చేయించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సూర్యాపేటకు ఇక్కడి నుంచే..

మండలంలోని కోదాడ- జడ్చర్ల హైవే నుంచి సూర్యాపేట -విజయవాడ జాతీయ రహదారికి వెళ్లే మార్గంలోనే మర్రికుంట వంతెన ఉంది. దీంతో వంతెన వద్ద రాకపోకల తాకిడి మరింత పెరగడంతో ఇరుకుగా మారింది. అదేవిధంగా మర్రికుంట మీదుగా సూర్యాపేట దగ్గర కావడంతో హుజూర్‌నగర్, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, మఠంపల్లి మండలాల ప్రజలు నిత్యం ఈ వంతెనపై నుంచి వెళ్తుంటారు. అదేవిధంగా ఈ వంతెన 60 ఏళ్ల క్రితం నిర్మించినది కావడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. దీంతో వంతెన పైనుంచి పాదాచారులు, వాహనదారులు బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు. అదేవిధంగా కుతుబ్‌షాపురం వద్ద వంతెన కూడా ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి. కాగా ఆయా వంతెనలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై, మంత్రి కేటీఆర్ శంకుస్థాపన కూడా చేయడంతో త్వరలోనే ప్రజల సమస్య పరిష్కారం కానుంది.

ఎన్నో ఏళ్ల కల ఫలించింది



గత 60 ఏళ్ల క్రితం నిర్మించిన మర్రికుంట వంతెన శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం రద్దీ పెరిగి వంతెన ఇరుకుగా మారిన విషయాన్ని ఎమ్మెల్యే సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారు. దీంతో ఎన్నో ఏళ్ల నూతన వంతెన కళ నెరవేరనుండడంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం.

\- రామినేని అశోక్, మర్రికుంట

త్వరలో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటా



మర్రికుంట వంతెన విషయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు నా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి మర్రికుంట, కుతుబ్‌షాపురం వంతెనల పునర్నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించాను. త్వరలో నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాను.

\- శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్యే, హుజూర్‌నగర్

'అరిబండి'.. రాజకీయాల్లో ఆణిముత్యం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు



అరిబండి పుస్తకాన్ని ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు అందజేస్తున్న క్రాంతికుమార్

నేరేడుచర్ల : రాష్ట్ర రాజకీయాల్లో ఆణిముత్యం లాంటి వ్యక్తి అరిబండి లక్ష్మీనారాయణ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. సోమవారం నేరేడుచర్లలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు అరిబండి లక్ష్మీనారాయణ జీవిత చరిత్ర పుస్తకాన్ని లక్ష్మీనారాయణ మనుమడు, న్యాయవాది, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడారు. రాజకీయాల్లో ఆదర్శ మూర్తిగా, నిస్వార్థ సేవకుడిగా సేవలు అందించిన వ్యక్తి అరిబండి లక్ష్మీనారాయణ అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగేండ్ల శ్రీధర్, ఆదిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్య, ఎలిషా, హిందూజా, జగ్గయ్య తదితరులున్నారు.

ఆధార్ అనుసంధానం పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ పెండెం సుజాత

గరిడేపల్లి : ఉపాధి హామీ జాబ్ కార్డులకు ఆధార్ నెంబర్ల అనుసంధానాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో నూతన విధానానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఆధార్ అనుసంధానం చేసుకున్న కూలీలకు ముందుగా పనులు కల్పిస్తారన్నారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో 2550 మంది వివరాలను ఆన్‌లైన్ చేసుకున్నారని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నాటిన మొక్కల మెటీరియల్ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని చిన్న గారకుంటతండా సర్పంచ్ బాణోతు శ్రీనివాస్ కోరారు. టెక్నికల్ సమస్యతో బి ల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఎంపీడీఓ వనజ సమాధానం చెప్పారు. మండలంలో జాబ్ కార్డుల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని సర్పంచ్‌లు, కార్యదర్శులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎంఈఓ చత్రునాయక్ మాట్లాడుతూ.. మన ఊరు- మన బడి కింద మండలంలోని 20 పాఠశాలలకు నిధులు మంజూరు కా గా రెండు పాఠశాలలో మాత్రమే పనులు పూర్తయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుత్తి కొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, తహసిల్దార్ జి. కార్తీక్, ఏఓ ప్రియతంకుమార్, ఏపీఓ మహేష్‌బాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : సివిల్ జడ్జి



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

హుజూర్‌నగర్ : క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, కోర్టు కానిస్టేబుళ్లకు, సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల ద్వారా స్నేహ సంబంధాలను పెంపొందించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సాకేత్‌మిత్ర, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు నారపరాజు శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు రాఘవరావు, ఎన్.సత్యనారాయణ, బాలకృష్ణ, వీజీకే మూర్తి, అంజయ్య, యాదగిరి, ప్రవీణ్, రమణారెడ్డి, నాగార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై అసహనం



మాట్లాడుతున్న ఎంపీపీ చింత కవితారాధారెడ్డి

కోదాడరూరల్ : మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి పది మంది ఎంపీటీసీలకు గాను ఎంపీపీతో కలిపి ముగ్గురు, 16 మంది సర్పంచులకు గాను నలుగురు మాత్రమే హాజరుకావడం, సగానికి పైగా అధికారులు హాజరు కాకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. ప్రతిసారి ఇలాగే జరుగుతుందని, ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కంటి వెలుగును విజయవంతం చేయాలని కోరారు. తొగర్రాయి సబ్‌స్టేషన్ నుంచి కూచిపూడి వరకు గల రోడ్డును, గ్రామాల్లో భూ సమస్యలను, సమభావన సంఘాల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై ఆయా శాఖల అధికారులు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, పశువైద్యాధికారి నాగేంద్రబాబు, ఏఓ రజిని, ఏంఈఓ సలీం షరీఫ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవి, పీఆర్‌ఏఈ రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : తెలంగాణ జన సమితి (టీజేఎస్) ఆధ్వర్యంలో ఈనెల 30, 31 తేదీలలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్ నాయకులు ఎం.మల్లయ్య, ఎస్.కిరణ్ కుమార్‌లు కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో చలో ఢిల్లీకి సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఢిల్లీలో టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం నాయకత్వంలో పెద్దఎత్తున దీక్ష, సెమినార్ నిర్వహిస్తారని తెలిపారు. తెలంగాణలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఢిల్లీలో దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భిక్షం, లింగయ్య, సురేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ నాగరాజు

నేరేడుచర్ల : మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలో రూ.7 లక్షల వ్యయంతో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణానికి స్థానిక సర్పంచ్ పల్లెపంగ నాగరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన ఊరు- మన బడి పథకం కింద రూ. 35 లక్షలతో పాఠశాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటనర్సయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సైదులు, ఎంపీటీసీ నాగవేణి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి పద్మ, నాయకులు రంగయ్య, సంతోష్, ఉపేంద్ర, కృష్ణయ్య, సత్యం, సరిత, ప్రవీన్, సైదులు, సోమయ్య, నాగరాజు, చంద్రగిరి, అంగన్‌వాడీ టీచర్లు భూదేవి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



కోదాడరూరల్ : ఆర్థికసాయం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు



మునగాల : ఆర్థికసాయం అందజేస్తున్న శాలివాహన సంఘం నాయకులు

కోదాడరూరల్ : మండలంలోని నల్లబండగూడెంలో గల పోరస్ పరిశ్రమలో పనిచేస్తున్న మాతంగి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో తోటి కార్మికులంతా కలిసి రూ.32700 సేకరించారు. సోమవారం ఆ నగదును మృతిని కుటుంబసభ్యులకు అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షులు కోళ్ల శ్రీనివాస్, కాలసాని సురేష్, మేధ హేమసుందర్, బత్తుల రమేష్ ఉన్నారు.

శాలివాహన సంఘం ఆధ్వర్యంలో..

మునగాల : మండల కేంద్రానికి చెందిన కోదాడ అంజయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దీంతో సోమవారం శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కేవీ తరఫున..

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన వంటమాస్టర్ ఎ.వెంకటేశ్వర్లు కుమార్తె కుమార్తె ఉమకు బీఆర్ఎస్‌కేవీ తరఫున రూ.18 వేలు, 25 కేజీల బియ్యాన్ని ఆ సంఘం నియోజవర్గ అధ్యక్షుడు పి.ఉపేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరావులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఓజో ఫౌండేషన్ చేయూత

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన ఓర్సు కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆమె కుటుంబానికి ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న ద్వారా సోమవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆ ఫౌండేషన్ సభ్యులు శివశంకర్, బి.సైదులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



హుజూర్‌నగర్ : నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గరిడేపల్లిలో నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కోదాడలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బీజేపీ నాయకులు

కోదాడ : కోదాడలో నేతీజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణ యువమోర్చా ఆధ్వర్యంలో క్రాంతి పాఠశాలలో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. జననం తప్ప మరణం లేని మహనేత నేతాజీ అని అన్నారు. కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, నకిరికంటి జగన్, ఏపూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, వంగవేటి శ్రీనివాసరావు, చలిగంటి ప్రమీల, పిచ్చయ్య, మహేశ్వరి తదితరులున్నారు. అదేవిధంగా పట్టణంలోని కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేతాజీ జయంతి వేడుకలను నిర్వహించారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ, మండల అధ్యక్షుడు డి.శ్రీనివాస్, జి.అంజి, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.గోవిందరావు, సీహెచ్.నరసింహాచారి, నాయకులు కె.వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, అమరయ్య, కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో..

నేరేడుచర్ల : ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని సోమవారం నేరేడుచర్ల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నేతాజీ చిత్రపటానికి ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్య్ర ఉద్యమంలో నేతాజీ పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకుబ్, నాగ ప్రసాద్, జనార్దన్, జానకిరాములు, ఆదినారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, అనిత, నర్మద, వీణా, కవిత, నాగలక్ష్మి, రజిత, సుజాత, విజయలక్ష్మి, అపర్ణ, సత్య, వసంత, మన్సూరీ, విద్యార్థులు ఉన్నారు.

అడ్లూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో..

కోదాడరూరల్ : మండల పరిధిలోని అడ్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్య్ర ఉద్యమంలో ఆయన పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తమ్మర సుబ్రహ్మణ్యశర్మ, ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, సారెడ్డి పద్మ, అలవాల దుర్గ, ఏ.యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

స్ఫూర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో..

గరిడేపల్లి : బ్రిటీష్ వాడి గుండెల్లో మర ఫిరంగులు మోగించిన పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్ఫూర్తి యువజన సంఘం అధ్యక్షుడు అనంతు కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రాం సైదులు, చామరూరి అంజి, ఉదయ్, సురభీ వీరబాబు, రామదాసు, రామ్మూర్తి, మహేష్, వేణు, నాగరాజు, అంజి, సంజురెడ్డి, గణేష్, పవన్, తరుణ్, భిక్షం, శివ, సైదులు, కార్తీక్ తదితరులు ఉన్నారు.

గోడౌన్లను సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు రుణాల చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరి పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కట్టా గోపాలరావుతో కలిసి రైతులకు రుణాల చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. లింగగిరిలో ఉన్న 500 మెట్రిక్ టన్నుల గోడౌన్, లక్కవరంలో నూతనంగా నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోడౌన్‌లలో 17 మంది రైతులు సుమారు 10 వేల ధాన్యం బస్తాలు నిల్వ ఉంచారని తెలిపారు. గోడౌన్‌లో ధాన్యం ఉంచిన 5 మంది రైతులకు బస్తాకు రూ.వెయ్యి చొప్పున రూ. 23 లక్షల రుణాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి, సీఈఓ, రైతులు పాల్గొన్నారు.

రోడ్ల వెడల్పు పనులను త్వరితగతిన చేపట్టాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో రోడ్ల వెడల్పు పనులను త్వరితగతిన చేపట్టాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బీజేపీ పట్టణ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.17 కోట్లతో చేపడుతున్న రోడ్ల విస్తరణ పనులు మందకొడిగా సాగుతుండడంతో దుమ్మూ ధూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణ ఉపాధ్యక్షుడు రామ్మూర్తి, నరేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రె డ్డి, నారాయణరెడ్డి, సైదులు, నాగిరెడ్డి తదితరున్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మోతె : మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో పాలేరు నది ఒడ్డున గల యాదవుల ఆరాధ్యదైవం శ్రీశ్రీ యలమంచమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సర్పంచ్ నర్సింహారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, సర్వారం ఎంపీటీసీ మేకల ఉపేంద్ర శ్రీనివాస్, గురుకృష్ణ, పురుషోత్తరావు, మధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారికి సన్మానం

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్ దిన్న ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు వైద్యాధికారిగా సేవలందిస్తున్న పల్లెపంగ అఖిల్ కిశోర్‌ను సోమవారం కాంగ్రెస్, సీపీఎం నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీపీఎం, కాంగ్రెస్ నాయకులు రవి, శ్రీధర్, సైదులు, చంద్రయ్య, నరేష్, శ్రీను, కార్యదర్శి శ్రీనివాస్, ఆశ వర్కర్లు జ్యోతి, సైదమ్మ తదితరులున్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

చిలుకూరు : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు ఆటల పోటీలను ప్రారంభించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటలు నిర్వహించారు. కరోనా తరువాత ఆటల పోటీలు నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నడిగూడెం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆటల పోటీలను ఆ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కర్నాటి శ్రీధర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొద్దాం

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దామని, అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని గుడిబండలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగురవేయాలన్నారు. ఫిబ్రవరి 6న భద్రాచలం నుంచి చేపట్టే హాత్ సే హాత్ పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ంలో నాయకులు ఇర్ల సీతారాంరెడ్డి, రేపూరి వెంకటాచారి, లిక్కి వెంకటయ్య, కొప్పుల శ్రీనివాసరెడ్డి, గద్ద ల వెంకటేశ్వర్లు, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కన్నారెడ్డి, సాగర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, లక్ష్మణ్‌రావు ఉన్నారు.

రైస్ మిల్లుల మూసివేత సరైంది కాదు

హుజూర్‌నగర్ : లాభాల్లో నడుస్తున్న రైస్ మిల్లులను మూసివేయడం సరైంది కాదని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు ఎం.నాగేశ్వరరావు అన్నారు. సోమవా రం హుజూర్‌నగర్‌లోని హమాలీ వర్కర్స్ యూ నియన్ కార్యాలయంలో అఖిలపక్ష ట్రేడ్ యూ నియన్ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వందలాది మందికి ఉపాధి కల్పించే రైస్ మిల్లులను మూసివేయడం.. కార్మికులను నడిరోడ్డుపైకి నెట్టి వేయడమేనని అన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు కాకి అజయ్, పి.గురవయ్య, వెంకన్న, పర్వతాలు, మల్లయ్య, సైదులు, పెద్ద నాగేశ్వరరావు, వీరయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటి వెలుగు'



చింతలపాలెంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ గ్యామా

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : కంటి వెలుగు వైద్య శిబిరానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎంపీడీఓ గ్యామా అన్నారు. సోమవారం చింతలపాలెంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో కంటి వైద్యులు హరినాథ్, సూపర్‌వైజర్ లక్ష్మి, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

వల్లాపురంలో..

నడిగూడెం : మండలంలోని వల్లాపురంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా సోమవారం 140 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీ ప్రసన్న, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, కంటి వెలుగు ప్రత్యేక అధికారి డాక్టర్.అనిత, డాక్టర్.హత్యా నాయక్, విజయ్‌కుమార్, కళావతి, రమాదేవి, పద్మావతి, నర్మదా, మధు, ఉప్పలయ్య, అశోక్, కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.